

- కన్నుల పండువగా లక్ష్మీ నరసింహుడి తిరుకల్యాణ మహోత్సవం
- వజ్రవైఢూర్యాల అలంకారంలో 'అయ్య'.. ముత్యాల పల్లకిపై 'అమ్మ'
- ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్
- గోవింద నామస్మరణతో పులకించిన యాదగిరి క్షేత్రం

## గగనమంత పందిరై.. భువనమే వేదికై..
# యాదగిరీశుడి కల్యాణ వైభోగం!

**ప్రజాపక్షం/యాదాద్రి :** శృతిలయల వేదమంత్రాల సాక్షిగా.. మంగళవాయిద్యాల హోరు నడుమ.. యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన 'తిరుకల్యాణ మహోత్సవం' బుధవారం రాత్రి అత్యంత కమనీయంగా, రమణీయంగా జరిగింది. 'కనులారా చూద్దాం.. కదలిరారమ్మ.. పసుపు కుంకుమ జంట కట్టి పెళ్లి నేడమ్మ! ' అన్నట్లుగా, జగత్ కల్యాణకారకుడైన నృసింహుడు తన ప్రాణేశ్వరి లక్ష్మీ అమ్మవారితో కలిసి పెళ్లిపీటలపై కొలువుదీరిన అపురూప దృశ్యం భక్తజనకోటిని పరవశింపజేసింది. కల్యాణ వేడుకలో భాగంగా స్వామివారు ధగధగలాడే వజ్ర వైఢూర్యాలతో దివ్యాలంకృతులై గజవాహనంపై ఊరేగగా, అమ్మవారు ప్రత్యేక ముత్యాల పల్లకిపై పట్టువస్త్రాలతో మెరిసిపోతూ భక్తులకు దర్శనమిచ్చారు. తిరువీధుల్లో సాగిన ఈ ఊరేగింపు భక్తుల గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. అంతకుముందు ఉదయం స్వామివారు హనుమంత వాహనంపై శ్రీరాముడి అలంకారంలో భక్తులకు అభయమిచ్చారు.

### స్వామి కళ్యాణం విశిష్టత

నృసింహ స్వామి కళ్యాణం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, అది జీవుడు దేవుడిని చేరుకునే మహత్తర ఘట్టం. భీకరమైన ఉగ్రరూపాన్ని వీడి, లోక రక్షణ కోసం లక్ష్మీ సమేతుడై శాంతమూర్తిగా స్వామి దర్శనమివ్వడం ఈ వే డుక ప్రత్యేకత. ఈ అద్భుత వేడుకకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వేలాదిగా తరలివచ్చిన భక్తులు హాజరై స్వా మివారి కృపకు పాత్రులయ్యారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు, ఆలయ ఇఒ భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త నర్సింహ్మమూర్తి పర్యవేక్షణలో అర్చక స్వాములు ఆగమశాస్త్రోక్తంగా వేడుకను పూర్తి చే రు. యాదగిరి కొండ మొత్తం 'గోవిందా.. నరసింహా.. ' నామస్మరణతో పులకించిపోయింది.



### ప్రభుత్వం తరపున పట్టువస్త్రాల సమర్పణ..

బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ దంపతులు, మంత్రి పొన్నం ప్రభాకర్, గవర్నర్ సతీమణి సుదా దేవ్ వర్మ హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ కళ్యాణ వేడుకలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దంపతులు అతిథులుగా హాజరయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన పట్టువస్త్రాలు కూడా వేడుకకు ప్రత్యేక శోభను చేకూర్చాయి.

### సుముహూర్తాన జీలకర్ర బెల్లం.. మాంగళ్యధారణ

ఇంద్రధనస్సును తలపించే విద్యుత్ దీపాల వెలుగులో, రాత్రి సరిగ్గా 9.30 గంటల సుముహూర్తాన కళ్యాణ తంతు శాస్త్రోక్తంగా సాగింది. ఆచార్యులు 'ధృవంతేవో రాజా వరుణో...' అంటూ వేద మంత్రాలను పఠిస్తుండగా స్వామివారికి, అమ్మవారికి జీలకర్ర బెల్లం సమర్పించారు. 'మాంగళ్యం తంతునా నేనా లోక రక్షణ హేతునా..' అనే మంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాలు మారుమ్రోగుతుండగా, స్వామివారు అమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఈ అపురూప ఘట్టాన్ని చూసి భక్తులు జయజయధ్వానాలు చేశారు.



## ఇంటర్ పరీక్షలకు తొలిరోజు
# 96.90% విద్యార్థులు హాజరు
### హైదరాబాద్‌లోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య..

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో మొత్తం 5,14,598 మంది విద్యార్థులకు గాను సెకండ్ లాంగ్వేజ్ పేపర్1 పరీక్షకు మొత్తం 4,98,695 మంది విద్యార్థులు (96.90 శాతం) హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ఉదయమే చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి కృష్ణ ఆదిత్య బుదవారం సికింద్రాబాద్, మారేడ్‌పల్లి ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంటర్ పరీక్ష కేంద్రాలను సందర్శించి, పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లు పరిశీలించారు. ఇంటర్ పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. మొత్తం పరీక్షల ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఇంటర్‌బోర్డ్ సిసి కెమెరాల నిఘాతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోనికి దింపింది. మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, జనగాం, సూర్యాపేట, నల్లగొండ, నిజామాబాద్, సిరిసిల్లా, భూపాలపల్లి, వరంగల్, కరీంనగర్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ములుగు, మెదక్, ఖమ్మం, యాదాద్రి తదితర జిల్లాలను సందర్శించి ఇంటర్ పరీక్షలను పర్యవేక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరిగినట్టు ఇంటర్ బోర్డ్ తెలిపింది.

**హైదరాబాద్ జిల్లాలో...**

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 84,032 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ ఇంటర్ పరీక్షకు 80,254 మంది, వొకేషనవొకేషనల్ పరీక్షకు 3,777 మంది హాజరయ్యారు. జనరల్‌లో 2738 మంది, వొకేషనల్‌లో 175 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం 'కాళేశ్వరం'కు చెల్లించిన అప్పు
# రూ.46,962.82 కోట్లు
### జనవరి వడ్డీ రూ.417.34 కోట్లు

**ప్రజాపక్షం/హైదరాబాద్:**కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిమ్మితం చేసిన అప్పులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో (2024–25 సంవత్సరం) రూ.46,962.82 కోట్ల అప్పును చెల్లించింది. తీసుకున్న అప్పునకు వడ్డీ రూపంలో గత నెల జనవరికి సంబంధించి నాలుగు బ్యాంకులకు మొత్తం రూ. 417.34 కోట్లను చెల్లించింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మొత్తంగా రూ. రూ. 72,765 కోట్ల అప్పును చెల్లించారు. అయితే ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 నుంచి2023 సంవత్సరం వరకు రూ. 25,803.34 కోట్లను చెల్లించింది. కాగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి అప్పుల చెల్లింపుల విషయంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ కార్పొరేషన్ ద్వారా ఒక వ్యక్తి ఆర్‌టిఐ ద్వారా సేకరించిన సమాచారాన్ని వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారు.

**చెల్లించి అప్పులు :** 2020 సంవత్సరంలో రూ 1,487.98.కోట్లు 2021 సంవత్సరంలో రూ 3,364.65కోట్లు,2022 సంవత్సరంలో రూ.9,077.01కోట్లు, 2023లో రూ 11,873.70 కోట్లు, 2024లో రూ 13,388.71 కోట్లు , 2025లో రూ 33,574.11కోట్లు.

**జనవరి నెలలో బ్యాంకుల వారిగా చెల్లించిన వడ్డీ :** పంజాబ్ బ్యాంక్ రూ.77.69 కోట్లు, యూనియన్ బ్యాంక్ రూ. 51.24 కోట్లు, బరోడా బ్యాంక్ రూ 15 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ. 273.41కోట్లు.

## యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు సృష్టించడానికి
# నైపుణ్య శిక్షణ అవసరం



మంత్రి జి.వివేక్ వెంకటస్వామి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** యువతకు మెరుగైన విదేశీ ఉపాధి అవకాశాలను సృష్టించడానికి నైపుణ్య శిక్షణ, కోర్సు ఎంపిక, పాస్‌పోర్ట్ సేవలతో పాటు ఇమ్మిగ్రేషన్ విధానాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సన్నిహిత సమన్వయం అవసరమని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ ఉపాధిని పెంపొందించడానికి డొమైన్ నైపుణ్యాలతో పాటు నిర్మాణాత్మక విదేశీ భాషా శిక్షణ చాలా కీలకమని అన్నారు. అంతర్జాతీయ నియామకాలకు అభ్యర్థులను సిద్ధం చేయడానికి మార్గదర్శకులు, కెరీర్ గైడ్‌ల బలమైన పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ప్రొఫెషనల్ కోర్సులతో పాటు భాషా శిక్షణ సౌకర్యాలను విస్తరించడం వల్ల విదేశీ ఉద్యోగ నియామకాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. ఈ సమావేశంలో సిపివి, ఓఐఎ కార్యదర్శి శ్రీప్రియ రంగనాథన్, జాయింట్ సెక్రటరీ, ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఎమిగ్రెంట్స్ సురిందర్ భగత్, హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌ఫోర్ట్ అధికారి అజిత్ జాన్ జాషువా పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటన నిందితులను
# కఠినంగా శిక్షించాలి : జాన్‌వెస్లీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో పసికందు మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో బాగంగా బుధవారం హైదరాబాద్‌లోని ఆర్‌టిసి క్రాస్ రోడ్డు వద్ద పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. కుల దురహంకారులపై హత్యా కేసు నమోదు చేయాలనీ, ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి నింధితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ప్లకార్డులు, జెండాలు, బ్యానర్లు పట్టుకుని ఆందోళన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ రజక సామాజిక వర్గానికి చెందిన మహిళ దేవాలయ ప్రవేశాన్ని అడ్డుకుని, చిన్నారి మృతికి కారకులైన గ్రామ సర్పంచ్ రామిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డితో పాటు 8 మందిపై హత్యానేరం నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్, ఎండీ అబ్బాస్, బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వెంకటేశ్, జె బాబురావు, ఎంవి. రమణ, ఆర్ శ్రీరాం నాయక్, పైళ్ల ఆశయ్య, టి స్కైలాబ్ బాబు, లెల్లల బాలకృష్ణ, ఉడుత రవిందర్‌తో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జస్టిస్ ఘోష్ కమిషన్ చెల్లదు
### హైకోర్టులో కెసిఆర్, హరీశ్ లాయర్ల వాదనలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టులోని పిల్లర్ నెంబర్ 20 బీటలు వారడంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కొట్టేయాలంటూ మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు వేర్వేరుగా వేసిన పిటిషన్లపై బుధవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. వాళ్లతోపాటు ఐఎఎస్ స్మితా సభర్వాల్, మాజీ ఐఎఎస్ ఎస్.కె.జోషి వేసన పిటిషన్లను చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. కెసిఆర్ తరపు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు వాదిస్తూ, కమిషన్ ప్రక్రియ చట్టబద్ధంగా లేదన్నారు. కెసిఆర్ కీర్తిప్రతిష్టలను దెబ్బతీసేలా కుట్ర జరిగిందన్నారు. కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో పెట్టకముందే మీడియాలో వచ్చిందని, ప్రభుత్వంలో ఉన్న వారే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పెట్టారని, పబ్లిక్ డొమైన్‌లో కూడా పెట్టేశారని చెప్పారు. హరీష్ న్యాయవాది వాదిస్తూ, ప్రాజెక్టు నిర్మాణం క్యాబినెట్ ఆమోదం మేరకే జరిగిందన్నారు. మేడిగడ్డ వద్ద 2023 వరదలు వచ్చి ఒక పిల్లర్ బీటలు వారిందన్నారు. కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ రిపోర్టు ఇచ్చిందన్నారు. దీనిపై జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ తీరు చట్టబద్ధంగా లేదన్నారు. పిటిషనర్లపై ఆరోపణలు చేసిన వాళ్లను విచారణ చేసేందుకు , ఆ ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు వీలుగా సెక్షన్ 8బి, 8సి ప్రకారం నోటీసులు ఇవ్వలేదన్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా సిబిఐ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించడం చెల్లదన్నారు. విచారణను ఈ నెల 27కి వాయిదా వేసిన హైకోర్టు, అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా పిటిషనర్లపై చర్యలు తీసుకోరాదన్న గత మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రకటించింది.

# రాష్ట్రంలో 21,232 మంది మావోయిస్టులు

- ఎన్‌కౌంటర్‌లో 1289మంది మృతి
- 14,078 మంది అరెస్టు
- లొంగిపోయింది 5,865 మంది
- అజ్ఞాతంలో మిగిలింది 11 మందే



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కగార్ ఆపరేషన్ మార్చి 31తో ముగుస్తున్నందున మావోయిస్టు పార్టీ నేతలు, కార్యకర్తల ఏరివేతకు కేంద్ర, రాష్ట్ర బలగాలు జల్లెడపడుతున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు పార్టీ బలం, బలగాలు, పరిస్థితిపై ఎస్ఐబి అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 21,232 మందిని ఎస్ఐబి గుర్తించిందని అధికారులు ధృవీకరించారు. వీరిలో వివిధ జిల్లాలలో పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 1289 మంది మరణించారు. వీరిలో సెంట్రల్ కమిటీ సభ్యులు 9 మంది, రాష్ట్ర కమిటీ సభ్యులు 33 మంది, జోనల్ కమిటీ సభ్యులు 23 మంది, జిల్లా కమిటీ సభ్యులు 118 మంది, ఏరియా కమిటీ సభ్యులు 334 మంది, ఇతర కార్యకర్తలు 772 మంది ఉన్నారు. ఇప్పటివరకు ఎస్ఐబి అరెస్టు చేసిన 14,078 మందిలో కేంద్ర కమిటీ సభ్యులు ఏడుగురు, రాష్ట్ర కమిటీ సభ్యులు 56 మంది, జోనల్ కమిటీ సభ్యులు 21, జిల్లా కమిటీ సభ్యులు 87, ఏరియా కమిటీ సభ్యులు 265 మందితో పాటు 13,642 మంది మావోయిస్టు కార్యకర్తలు ఉన్నారు. ఎస్ఐబి ముందు లొంగిపోయిన 5,865 మంది మావోయిస్టులలో కేంద్ర కమిటీ సభ్యులు ఏడుగురు, రాష్ట్ర కమిటీ సభ్యులు 34 మంది, జోనల్ సభ్యులు 33 మంది, జిల్లా కమిటీ సభ్యులు 201, ఏరియా కమిటీకి చెందిన వారు 889 మందితో పాటు 4701 మంది మావోయిస్టు కార్యకర్తలు ఉన్నారని ఎస్ఐబి అధికారులు నిర్ధారించారు. ఇక తెలంగాణలో మావోయిస్టు పార్టీకి చెందిన 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని, వీరు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని డిజిపి డాక్టర్ శివధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 'రైల్ పార్సిల్ యాప్' ఆవిష్కరణ

- ఇంటి వద్ద నుంచే పార్సిల్ బుకింగ్, డోర్ డెలివరీ
- 2030 నాటికి 3000 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్ లక్ష్యం
- జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ




**ప్రజాపక్షం/హైదరాబాద్:** దేశంలోనే మొట్టమెదటిసారి గా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పార్సిల్ రవాణాలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో నిర్వహించిన రైల్ పార్సిల్ లాజిస్టిక్స్ సదస్సులో 'రైల్ పార్సిల్ యాప్' ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ ఈ యాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,2030 నాటికి 3000 మిలియన్ టన్నుల సరుకు లోడింగ్ లక్ష్యాన్ని సాధించడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులు ఇంటి వద్ద నుంచే పార్సిల్ బుకింగ్ చేసుకొని, డోర్‌టుడోర్ పికప్‌తో పాటు డెలివరీ సేవలను పొందవచ్చు అని తెలిపారు. ఫారమ్‌లు నింపడం, క్యూలో నిలబడడం వంటి ఇబ్బందులు లేకుండా సులభంగా సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. టాక్సీ బుక్ చేసేంత సులభంగా పార్సిల్ బుక్ చేయగలిగే విధంగా ఈ యాప్ రూపొందించబడిందని సంజయ్‌కుమార్ అన్నారు. ఇంటి వద్ద పికప్ నుండి ఇంటికే డెలివరీ వరకు సమగ్ర సేవలు ఈ యాప్ ద్వారా అందుబాటులో ఉంటాయన్నారు. అంతేకాకుండా రియల్ టైమ్ ట్రాకింగ్ సౌకర్యం,ప్రతి దశలో ఆటోమేటిక్ మొబైల్ నోటిఫికేషన్లు, సేవా సంస్థల ఛార్జీలు, రేటింగ్స్ స్పష్టంగా ఈ యాప్‌లో ఉన్నాయన్నారు.యుపిఐ, కార్డు, నెట్ బ్యాంకింగ్ ద్వారా డిజిటల్ చెల్లింపులు చేసే సౌకర్యం కూడా ఉందన్నారు. పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ యాప్‌ను మొదట హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖపట్నం, బెంగుళూరు, చెన్నై నగరాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ఇదే సందర్భంగా సరుకు రవాణా మార్కెట్‌పై అధ్యయనం చేయడానికి ఇండియమన్ ఇన్స్టూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బెంగుళూరుతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ అధ్యయనం ద్వారా డిమాండ్, అంచనాలు, రవాణా పోటీ విశ్లేషణ, పరిశ్రమల సర్వేలు, మౌలిక సదుపాయాల లోటుపాట్లపై సమగ్ర నివేదిక రూపొందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ కె. పద్మజ, దక్షిణ మధ్య రైల్వే ప్రధాన ఆర్థిక సలహాదారు హేమ సునీతతో పాటు చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎ.శ్రీధర్‌తో, ప్రదీప్, శ్రీనివాస్, నాగరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాజ్యసభకు పంపాలని కోరుతా
### రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తనను రాజ్యసభకు పంపాలని సిఎం రేవంత్‌రెడ్డితో పాటు టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌లను అడుతానని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన బుధవారం మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడుతూ, రాజ్యసభ సీటు కోసం ఢిల్లీకి ఫోన్ చేస్తానన్నారు. గతంలో ''దక్షిణ భారతదేశానికి జాతీయ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్ష పోస్ట్ ఇవ్వాలని ఎఐసిసిని అడిగా.. అనుకోని కారణాల వల్ల నాకు ఆ పోస్ట్ రాలేదు. నేను పార్టీ కోసం పని చేశా, పనిచేస్తున్నా. పార్టీ పరంగా రాజ్యసభ ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తే బావుంటుంది. రాజ్యసభ కావాలని సిఎంను ,పిసిపి ఛీఫ్‌ను అడుగుతా.. పార్టీకి నేను చేసిన సేవ సిఎంకు , పిసిసికి తెలుసు.. హై కమాండ్ దృష్టిలో కూడా నేను ఉంటాను పార్టీలో కార్యకర్తకి ఇచ్చిన సంతోషమే..' అని కోదండరెడ్డి తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

టెండర్ నోటీసు నం. SCR-BZA- SNT-E25-OT-25-26 తేదీ:24.02.2026 PUB/2021

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి తరపున కింద సంతకం చేసిన వ్యక్తి తేదీ: 23.03.2026న మధ్యాహ్నం 3.30 గంటల వరకు కింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 పని పేరు: టెండర్ నోటీసు నం. & తేదీ: SCR-BZA-SNT-E25-OT-25-26, తేదీ: 24.02.2026 విజయవాడ డివిజన్:- విజయవాడ డివిజన్‌లోని స్టేషన్ ప్రాంగణంలోని ABS హట్‌లలో & ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ విభాగంలోని మధ్య విభాగంలో RDSO వెర్షన్ ఫైర్ & స్మోక్ డిటెక్టర్ అలారం వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సంబంధించి S&T పనులు. టెండర్ విలువ (రూ.): 7,35,19,940.54 EMD (రూ.): 5,17,600.00 ఆన్‌లైన్ లేదా బిడ్ సెక్యూరిటీ ద్వారా మాత్రమే CTB (రూ.): NIL పూర్తి వ్యవధి: 365 రోజులు.

ముగింపు తేదీ మరియు సమయం: సమయం మధ్యాహ్నం 3.30 గంటలు తేదీ 23.03.2026
1. టెండర్ నిబంధనలు / పనుల పేరు పూర్తిగా, పైన పేర్కొన్న పనుల సారూప్యత, అర్హత ప్రమాణాలు మొదలైన వివరాలు 'www.ireps.gov.in' వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి.
2. ఏదైనా టెండర్‌కు ఏవైనా మార్పులు / దిద్దుబాటును గమనించడానికి టెండర్ ముగింపు తేదీకి ముందు 'www.ireps.gov.in' వెబ్‌సైట్‌ను సందర్శించాలని భావి టెండరుదారులకు సూచించడమైనది.
3. టెండర్ నోటీసు డివిజనల్ రైల్వే మేనేజర్ (సిగ్నల్ & టెలికాం), ఎస్.సి. రైల్వే విజయవాడ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడుతుంది.
4. ఎటువంటి కారణం చూపకుండా టెండర్ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎస్&టి), విజయవాడ.

టెండర్ నం. GTL-EM-68-2025-26 తేదీ: 24.02.2026 PUB/2022

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/మెయింటెనెన్స్/గుంతకల్ ఈ క్రింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నం.: GTL-EM-68-2025-26 పని పేరు: గుంతకల్ డివిజన్: 1. GY: ఫ్రైట్ డిపో/GY యొక్క ATC వద్ద యార్డ్ పరీక్ష సౌకర్యాలు మరియు మోడల్స్ కోసం ఓపెన్ షెడ్‌కు మెరుగుదలలు. - విద్యుత్ ఏర్పాట్లు., 2. గూటీలోని డీజిల్ లోకో షెడ్‌లో లోకోమోటివ్ నిర్వహణ కోసం సౌకర్యాల సృష్టి మరియు మెరుగుదల కోసం విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ (రూ.): 72,20,745.37/-
ముగింపు తేదీ మరియు సమయం: 18-03-2026 మధ్యాహ్నం 3 గంటలకు
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.inకు లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క సవరణ ఏదైనా ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండరుదారులు టెండర్ డాక్యుమెంట్‌ను http://www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్.

ఇ-టెండర్ ఆహ్వాన నోటీసు (http://ireps.gov.in ద్వారా) PUB/2023

సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ ఆఫ్ టెండరింగ్‌లో కింది పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్, సికింద్రాబాద్ ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 NIT నం.: E29CTrDSC_11-2025-26 తేదీ: 24.02.2026 పని పేరు: టెండర్ నం. E29CTrDSC_11- 2025-26 తేదీ. 24.02.2026 '65 చదరపు మిమీ కేటనరీ మరియు 107/150 చదరపు మిమీ HDG కాపర్ కాంటాక్ట్ వైర్, LT సరఫరా ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్లతో కూడిన 25kV, 50Hz సింగిల్ ఫేజ్ ఎ.సి. ట్రాక్షన్ ఓవర్‌హెడ్ పరికరాల రూపకల్పన, సరఫరా, నిర్మాణం, పరీక్ష & కమిషన్ చేయడం. ప్రతిపాదిత "1. ELS/లల్లాగూడలో 225 నుండి 300 లోకోమోటివ్‌లకు హోమింగ్ సామర్థ్యాన్ని పెంచడం మరియు 2. దక్షిణ మధ్య రైల్వేలోని TSMD/మౌలా-అలీలో వందే-భారత్ రేకల నిర్వహణ కోసం మౌలిక సదుపాయాలను పెంచడం" దృష్ట్యా ఇప్పటికే ఉన్న OHEకి మార్పులు చేయడంతో సహా. అంచనా వ్యయం (రూ.): 3,18,72,501.75/- EMD/బిడ్ భద్రత (రూ.): 3,09,400.00/- డాక్యుమెంట్ ధర (రూ.): ఆన్‌లైన్ టెండర్ డాక్యుమెంట్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి వ్యవధి: 06 నెలలు ముగింపు తేదీ: 20.03.2026 మధ్యాహ్నం 3:00 గంటలకు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి http://ireps.gov.in వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి.
2) బిడ్డర్ IREPS.gov.in ద్వారా బిడ్ సెక్యూరిటీని అందించాలి లేదా భారతదేశంలోని షెడ్యూల్ చేయబడిన వాణిజ్య బ్యాంకు నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్‌గా సమర్పించాలి. బ్యాంక్ గ్యారెంటీ బాండ్ అనుబంధం-VII ప్రకారం ఉంటుంది మరియు బిడ్ చెల్లుబాటు వ్యవధి తర్వాత 90 రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రసీదులు, FDR మొదలైన వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపు అనుమతించబడదు.
3) టెండర్ సమర్పణ వ్యవధిలో అంటే టెండర్ ముగింపుకు పదిహేను రోజుల వ్యవధిలో టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
4) టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) కోసం టెండర్‌దారుడు గమనించాలి.
చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, Const., సికింద్రాబాద్.

టెండర్ నోటీసు నెం.18_DRM_W_HYB_26 తేదీ. 23/02/2026 PUB/2024

భారత రాష్ట్రపతి తరపున, డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్, హైదరాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ 20/03/2026 మధ్యాహ్నం 3 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కింది పనుల కోసం ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్ నెం.: 19_DRM_W_HYB_26 పని పేరు: ఎ) యార్డ్ మెటీరియల్ కేటాయింపు SSE/P.Way/MED & WDR కింద ఒక్కొక్క స్టేషన్‌లో ఆరు స్టేషన్లలో స్టాకింగ్ రూమ్. బి) హైదరాబాద్ డివిజన్ - స్టేషన్ మరియు పిడబ్ల్యుఐ కార్యాలయాలలో స్లీపర్ మ్యాటింగ్. సి) హైదరాబాద్ డివిజన్ - సివిబి - 500 మీటర్లకు సైడ్ డ్రెయిన్ రైజింగ్ (స్టోన్ మేసన్రీ). డి) హైదరాబాద్ డివిజన్ బికెయు 600 మీటర్లకు స్టోన్ మేసన్రీతో కటింగ్‌లో సైడ్ డ్రెయిన్ ఏర్పాటు. ఇ) హైదరాబాద్ డివిజన్ MLY వద్ద LC నం. 2A కోసం అప్రోచ్ రోడ్డు ఏర్పాటు సుమారు విలువ (రూ.): 5,91,59,895 EMD (రూ.): 4,45,800

టెండర్ నంబర్: 20_DRM_W_HYB_26 పని పేరు: ఎ) HYB డివిజన్: రన్నింగ్ రూమ్ నిర్మాణం 28 పడకల కెపాసిటీ KRNT వద్ద. IRPSM ID: 11.03.64.25.3.52.008. బి) HYB Div :- ALPR వద్ద మర్చంట్ రూమ్, హమాల్స్ షెడ్ మరియు JKPT వద్ద మాత్రమే మర్చంట్ రూమ్ మరియు 04 గూడ్స్ షెడ్లలో 6 ఓపెన్ షవర్స్ అంటే VDI, ALPR, GWD, JCL-(IRPSM ID: 11.03.53.25.3.52.004) సుమారు విలువ (రూ.): 4,48,10,431 EMD (రూ.): 3,74,100

టెండర్ నంబర్: 21 DRM_W_HYB_26 పని పేరు: హైదరాబాద్ డివిజన్: ఎ) SSE/W/WS/LGD కింద CWS/LGDలోని పవర్ కార్ షాపులో SC ఎండ్ వైపు పిట్ లైన్ పొడిగింపు, బి) SSE/W/WS/LGD కింద CWS లల్లాగూడలో ఎపాక్సీ రీఫ్లోరింగ్ సిస్టమ్‌తో రీఫ్లోరింగ్ సుమారు విలువ (రూ.): 64,38,658 EMD (రూ.): 1,28,800

టెండర్ నంబర్: 22 DRM_W_HYB_26 పని పేరు: హైదరాబాద్ డివిజన్ A) STTC/MLYలో అడ్మినిస్ట్రేషన్ భవనం ముఖభాగం మరియు గదులకు STTC మెరుగుదల, B) STTC మౌలా అలీవద్ద హాస్టల్ భవనం యొక్క ప్రతిపాదిత మెరుగుదల, C) STTC - STTC మౌలా అలీ వద్ద స్టోర్ రూమ్ (11mx8m) నిర్మాణం ప్రతిపాదిత సుమారు విలువ (రూ.): 3,57,24,881 EMD (రూ.): 3,28,600

మరిన్ని వివరాల కోసం www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి
డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), హైదరాబాద్
A2563

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.



## ఆర్ట్ ఆఫ్ ఆన్సరింగ్‌పై అవగాహన

**ప్రజాపక్షం/చర్లపల్లి:** నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ ఆన్సరింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిసి రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత గ్రాఫాలజిస్ట్ డాక్టర్ వై. మల్లిఖార్జునరావు 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షరాసే సమయంలో తమ చదువులో మంచి ప్రతిభను కనబర్చడం, మంచి మార్కులు సాధించడం చేతిరాత ముఖ్యమని వివరించారు. తను ప్రభుత్వ పాఠశాలలో చదివి యుకె యూనివర్సిటీలో గ్రాఫాలజీ నేర్చుకుని ఈ స్థాయికి ఎదిగానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరవింద్‌కుమార్, శ్రీదేవి, వరమ్మ, ఏ సంధ్యారాణి, కమల, తదితరులు పాల్గొన్నారు.



## వైకుంఠధామంలో కనీస సౌకర్యాలు కరువు

**ప్రజాపక్షం/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, చిలుకనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్, డివిజన్ ఇన్చార్జ్ అకిటి ఆగం రెడ్డి ఆధ్వర్యంలో వైకుంఠధామం మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వైకుంఠధామంలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడం, నీటి సౌకర్యం లేకపోవడం వల్ల దహన సంస్కారాలకు సమస్య అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, రానున్న రోజుల్లో మెరుగైన మౌలిక వసతులను కల్పించే చర్యలు చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 27న ఆర్మీ జవాన్ విగ్రహ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/దోమ:** పరిగి నియోజకవర్గంలోని దోమ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ముందు దాదాపూర్ గ్రామానికి చెందిన తోకని శ్రీనివాస్ దేశ రక్షణకోసం పనిచేసిన యువకుడు 21 సంవత్సరాలకి అమరుడైనాడు. అలాంటి ఆర్మీ జవాన్ యొక్క విగ్రహం ఈ నెల 27న దాదాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ఉంటుది. విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ ను దోమ సర్పంచు మాలి శివకుమార్ రెడ్డి సమక్షంలో స్థానిక నాయకులు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి, సురేష్, దస్తయ్య, వెంకటేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాభివృద్ధి పనులు ప్రారంభించాలి

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో గతంలో ప్రతిపాదించిన పలు ప్రజాభివృద్ధి పనులు, పార్కు సుందరీకరణ పనులను వెంటనే చేపట్టాలని మచ్చబొల్లారం మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ కోరారు. బుధవారం ఆయన జిహెచ్ఎంసి మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను కల్సి వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ నేతలు సురేందర్




## 14 తులాల బంగారం చోరీ.. నిందితుడి అరెస్టు

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు తాళం దొరకడంతో పని సులువైందనుకున్నాడో దొంగ. అదును చూసి ఇంట్లోకి ప్రవేశించి 14తులాల బంగారు ఆభరణాలను దోచుకుని ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4:30గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టివి ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్‌ను తెరిచి అందులోని సుమారు 14తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు. అదే రోజు సాయంత్రం 6గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు. నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాలతో నిందితుడు పత్రో శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాళం చెవులను డోర్ మ్యాట్ల కింద, షూ రాక్‌లలో, కిటికీల సందుల్లో లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు సూచించారు.

# కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక పార్టీ సిపిఐ

### సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్




**ప్రజాపక్షం/నిజాంపేట్:** అనునిత్యం పేద ప్రజల, కార్మికుల సమస్యలపై పోరాడేది ఒక్క కమ్యూనిస్టు పార్టీనే అని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్ అన్నారు. నిజాంపేట్ సర్కిల్ ప్రగతినగర్ పంచవటి అపార్ట్‌మెంట్స్‌లో సిపిఐ బాచుపల్లి మండల సమితి సమావేశం మండల సిపిఐ కార్యదర్శి పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్ విచ్చేసి మాట్లాడుతూ మండలంలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా చెత్త పేరుకుపోవడం, చెరువులలో గుర్రపు డెక్క పెరగడంతో దోమల బెడద తీవ్రంగా మారిందన్నారు. నిజాంపేట్ సర్కిల్‌లో శానిటేషన్ వ్యవస్థ కుంటుపడిందని, ఎక్కడ చూసినా చెత్తా, చెదారం, దోమల స్వైర విహారం, మురుగునీరు పొంగి పొర్లడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నా అధికారులు పట్టించుకోవడం లేరని మండిపడ్డారు. సర్కిల్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు తదితర పనులు పెండింగ్‌లో ఉన్నాయని, గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, రెవెన్యూ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించారు కానీ కార్యాలయం నిర్మాణం పెండింగ్‌లో ఉందని తెలిపారు. నిజాంపేట్ సర్కిల్ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించి సంవత్సరాలు గడుస్తున్నా భవనం నిర్మించకుండా వదిలేశారని అన్నారు. నిజాంపేట్ సర్కిల్‌లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి యాదయ్య, వాసు, పొన్నకంటి దస్తగిరి, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు 68,169 మంది హాజరు



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** బుధవారం ప్రారంభమైన ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సర వార్షిక పరీక్షలు మేడ్చల్ జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా హాజరు కావాల్సిన 70,268 విద్యార్థులకు గాను 2,099 మంది గైర్హాజరు కాగా 68,169 మంది హాజరయ్యారని జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారి కిషన్ తెలిపారు. జిల్లాలోని ఏ పరీక్షా కేంద్రంలోనూ మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా ఇంటర్‌మీడియట్ అధికారి కిషన్, శామీర్‌పేట మండల తహసీల్దార్ సుచరిత, ఇతర అధికార్లతో కల్సి శామీర్‌పేట మండలం తూంకుంటలోని సాయితేజ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజి, ఉప్పర్‌పల్లిలోని ఎక్స్‌లెన్షియా జూనియర్ కాలేజి పరీక్షా కేంద్రాలకు వెళ్లి పరీక్షల నిర్వహణ ను పరిశీలించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తం గా ఉంటూ పరీక్షలు సజావుగా పూర్తయ్యే లా చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్న గదుల్లోకి వెళ్లి వారికి అవసరమైన మంచి నీరు. లైట్లు, టాయిలెట్లు, ప్రాథమిక వైద్య సదుపాయా లు ఏ మేరకు ఉన్నాయన్న విషయాలను అడిగి తెల్సుకొన్నారు. పరీక్షా గదుల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పని తీరును డిస్ప్లే కార్యాలయంలో చూసారు.

# ఖైదీల వ్యవసాయక్షేత్రంలో కోల్డ్‌ప్రెస్ ఆయిల్ యూనిట్ ప్రారంభం



**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఆయుర్వేద గ్రామం ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ఖైదీల పునరావాసానికి దోహదపడే మోడల్ ప్రాజెక్ట్ అని తెలంగాణ జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్యమిశ్రా అన్నారు. చర్లపల్లి ఖైదీల సంక్షేమం, పునరావాసానికి మరొక ముందడుగుగా చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేతర(పిఎసి)లో ఆయుర్వేద గ్రామం, కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్‌ను సౌమ్యమిశ్రా ప్రారంభించారు. ఆరు సంవత్సరాల విరామం అనంతరం పిఎసిలో ఆయుర్వేద గ్రామాన్ని పునఃప్రారంభించడం ద్వారా జైళ్ల శాఖలో సంక్షేమ ఆధారిత సంస్కరణలకు నూతన ఊపిరి పోసినట్లైంది. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో రెండో ఆయుర్వేద గ్రామం కాగా మొదటిది సికాలో విజయవంతంగా ప్రారంభమైంది. ఆయుర్వేద చికిత్సలు, థెరపీలు నామమాత్రపు చార్జీలతో అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు, శిక్షణ పొందిన థెరపిస్టులు, సిబ్బందితో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్‌లో సంప్రదాయ పద్ధతిలో రసాయనా లు లేకుండా నూనెల తయారీ జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ఆరోగ్య చైతన్య యుగంలో కోల్డ్‌ప్రెస్ నూనెలకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈ యూనిట్ కీలకంగా మారనుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు జీర్ణక్రియ మెరుగుపర్చి సమగ్ర ఆరోగ్యానికి తోడ్పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ రేంజ్ డిఐజి శ్రీనివాస్, వరంగల్ రేంజ్ డిఐజి సంపత్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎస్ఎం ఖాలిద్, పిఎసి, కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారులు భరత్, ప్రమోద్, వైద్యులు వైబి రమేష్, గౌతమ్, డిఎస్‌లు కాళిదాస్, శ్రీమన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించండి





### ఎమ్మెల్యే మాధవరం

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి:** కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని, పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా అభివృద్ధి పనులకు నిధులు అందజేయాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి కోరారు. నూతనంగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సృజనను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు. గడిచిన ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి పెండింగ్ పనులు నిలిచిపోయిన కారణాలను తెలిపారు. వర్షాకాలంలోపు వరద నీటి కాలువల నిర్మాణం పనులు పూర్తి చేయా లని కోరారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఫ్లై ఓవర్‌ల నిర్మాణం, అండర్ పాస్‌ల నిర్మాణం వంటివి త్వరితగతిన చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అభివృద్ధి పనులను చేపడతామని తెలిపారు.

**సైబరాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బండి రమేష్**

సైబరాబాద్ నూతన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితులైన డాక్టర్ సృజనను బుధవారం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధిపై అలాగే ట్రాఫిక్ సమస్యలపై సమగ్రంగా చర్చించారు. జెఎన్‌టియు సమీపంలో ఫ్లై ఓవర్, అండర్ పాస్‌ల నిర్మాణం, ఫుట్ ఓవర్ బ్రిడ్జీల ఏర్పాటు, వైజంక్షన్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మానాని కి ప్రభుత్వం కేటాయించిన నిధులను విడుదల చేసి త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే పార్కు అభివృద్ధికి మెరుగైన చర్యలు తీసుకోవాలని, గోకుల్ ప్లాట్స్ హై టెన్షన్ లైన్ నుండి విద్యుత్ నగర్ మీదుగా హైటెక్ సిటీ వైపు రైల్వే అండర్‌పాస్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. డ్రైనేజీ, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు ఏర్పాటు వంటి ప్రాథమిక సౌకర్యాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా చేరేలా చర్య లు తీసుకోవాలన్నారు. కమిషనర్ సృజన ఈ అంశాలపై సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, ఏఎంసి చైర్మన్ పుష్పారెడ్డి, జివిఆర్, దేశాల్, దినేష్, రఘు, ఏఎంసి డైరెక్టర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయాలి

### కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ప్రజాపక్షం/పూడూర్:** సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. పరిగి నియోజకవర్గంలోని పూడూర్ మండల పరిధిలోని మరియాపూర్ గ్రామం నందు భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుసుమ పంటపై క్షేత్రదినోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ కుసుమ పంట సాగు రైతులకు లాభదాయకమైన, ప్రత్యామ్నాయ పంటగావేయాలని,కుసుమపంట వల్ల అధిక దిగుబడి వస్తుందని, జిల్లాలో రెండు లక్షల 26వేల ఎకరాలలో కుసుమ పంట పండిస్తున్నారని రాష్టంలో రెండవ స్థానంలో ఉందని ,ఉత్పత్తి ,ఉత్పాదకత బాగా ఉండే పంటను పండించుకుంటే దిగుబడి బాగా వస్తుందన్నారు. ఎక్కువ వ్యవసాయంపై రైతులు ఆధారపడి ఉన్నారని,వ్యవసాయం టెక్నికల్ సబ్జెక్ట్ ఉంటుందని వ్యవసాయ సాంకేతిక పద్ధతులను పాటించాలన్నారు. రైతులు అధిక దిగుబడి కలిగే ఉండాలన్నారు. పంట పండించే విషయంలో పంట మార్పులు చేర్పులు చేయాలి. గ్రామస్థాయి నుండి దేశస్థాయి వరకు వ్యవసాయ అభివృద్ధి జరుగుతుందన్నారు. శాస్త్రవేత్తలు కుసుమ పంటలో మెరుగైన విత్తన రకాలు, ఎరువులు నిర్వహణ, పురుగులు వ్యాధులు నియంత్రణ, నీటి వినియోగం సమర్థత వంటి అంశాలపై వివరించారు. వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఆదాయం భద్ర త కల్పించే ముఖ్యమైన నూనె గింజల పంటగా కుసుమ నిలుస్తోంది.




తక్కువ నీటితో సాగు చేయగలడం ఎండలకు తట్టుకునే స్వభావం కలిగి ఉండడం వల్ల కుసుమ పంట వర్షాధార ప్రాంతాల్లో విశేషంగా అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రత్యేకంగా అధిక దిగుబడి సాధనకు సిఫార్సు చేసిన విత్తన రకాలు, సమయానుకులంగా విత్తనం సమగ్ర పురుగు తొలగింపు నిర్వహణ పద్ధతులు అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్‌కె మాతూర్, ఆత్మ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సైటిస్టులు జవహర్ సతీష్, సురేష్, తదితరులు పాల్గోన్నారు.

## నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలి

### అదనపు కలెక్టర్ సుధీర్

**ప్రజాపక్షం/వికారాబాద్ :** బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధికగమించాలని జిల్లా అదనపుకలెక్టర్ సుధీర్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకర్లతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తు బ్యాంకర్లు ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో నిరుపేదల కుటుంబాలు, బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థిక ఎదుగుదలకు గాను సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, బ్యాంకులింకేజీ రుణాలుగా నూతనంగా ఏర్పడే మహిళా సంఘాలకు వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించాలని డిఆర్డి మెప్మా, అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి,రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి, హర్షరఘురాం, సదానందం, తదితరులు పాల్గొన్నారు.







## సంక్షేమ కార్డులు పంపిణీ

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి :** భవన నిర్మాణ కార్మికులకు సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం శ్రీశ్రీ నగర్ సిపిఐ కార్యాలయంలో సంక్షేమ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ కార్డు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్డు ఉన్న మహిళా కార్మికులకు డెలివరీ అయితే ఇరవై వేల రూపాయలు, యాక్సిడెంట్‌లో చనిపోతే ఆరు లక్షలు, చేయి విరిగితే యాభై వేలు ఇలా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కార్మికులు ప్రతీ ఒక్కరు ఈ కార్డు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు చంద్రమ్మ, మనోచారి, ఉమారాణి, కృష్ణవేణి, రాములు, తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితాపై సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయాలని ఎంఎంసి ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉప్పల్ జోన్ కార్యాలయంలో ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లు జి.రాజు,కె.శ్రీహరి,ఎస్.నిత్యానంద్,ఉప్పల్ మండల తహసీల్దార్ ఎల్.ఫూల్ సింగ్ చౌహాన్ లతో ఎన్నికల (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై జోనల్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ మాట్లాడుతూ బూతు స్థాయిలో ప్రతి ఇంటికి తిరిగి ఓటర్ల జాబితాను త్వరితగతిన ఇచ్చిన సమయంలో పూర్తి చెయ్యాలని ప్రతి ఒక్కరూ బాద్యతతో విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ, బీఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## బలహీన వర్గాలకు అండగా సిఎం రేవంత్‌రెడ్డి

### అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత న్యాయం చేస్తుందని, నిరుపేదలకు గృహవసతి కల్పించడం సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమఠం శిరీషా కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అలియాబాద్ మున్సిపాలిటి లాల్‌గడిమలక్‌పేటలో మ్యాకల మాధవి మహేష్ లబ్ధిదారు నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశాన్ని చైర్ పర్సన్ కమఠం కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, రాష్ట్ర సీనియర్ నక్క ప్రభాకర్‌గౌడ్, జిల్లా ఆర్‌టిఏ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి లు విచ్చేసి ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ శిరీషా కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాల్లో స్థిరత్వం, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ప్రభుత్వ సహాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ఒక నిరంతర ప్రక్రియ అని ఇంకా అర్హులైన వారు ఉన్నట్లయితే వారందరికి దశల వారీగా ఇళ్లు మంజూరు చేయిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు తలారి మౌనిక బాబు, ముద్దం సుధాకర్‌రెడ్డి, జశ్వంత్‌రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ బిక్షపతి, మాజీ సర్పంచ్ ఎల్ల మల్లేష్, మాజీ ఎంపిటిసి అశోక్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, ఉపాధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము, ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు, మాజి సర్పంచ్ కమఠం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తా..

### కౌన్సిలర్ బొమ్మలపల్లి మల్లేష్‌యాదవ్



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని 20వ వార్డు కౌన్సిలర్ బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మున్సిపల్ కేశవరం 20వ వార్డు కార్యాలయలంలోని దళిత కాలనీలో మోరీ సమస్యను కౌన్సిలర్ మల్లేష్ యాదవ్ పరిశీలించారు. గత కొంత కాలంగా ఎస్సి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడంతో వర్షపు నీరు, మురికి నీరు ఇండ్లలోకి చేరుతోందని మహిళలు కౌన్సిలర్ దృష్టికి తీసుకవచ్చారు. మాజీ వార్డు సభ్యుడు సాయికుమార్, నూతన కౌన్సిలర్ బొమ్మలపల్లి మల్లేష్‌యాదవ్‌లు ఎస్సి కాలనీలో పర్యవేక్షించారు. అనంతరం కౌన్సిలర్ మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ కేశవరంలోని ఎస్సి కాలనీలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి ముఠా అరెస్ట్

**ప్రజాపక్షం/పరిగి :** వికారాబాద్ జిల్లాలోని పరిగి సుగుణ స్టీల్ ఫ్యాక్టరీ దగ్గర బుధవారం 1కేజీ 50గ్రాములు గంజాయిని పట్టుకొని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు నితీష్ రఘూక్, సూరజ్ కుమార్‌లు బీహార్ రాష్టం నుండి గంజాయిని తీసుకువచ్చి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారికి విక్రయిస్తున్నారని తెలిపారు. సిఐ నీరజాదేవి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పోటీ ప్రపంచంలో విద్యార్థులు డిజిటల్ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

కేంద్ర పిఎంశ్రీ పాఠశాల నోడల్ అధికారి శివరతన్



**ప్రజాపక్షం/కొత్తూరు:** విద్యార్థులు డిజిటల్ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని కేంద్ర ప్రభుత్వ పిఎం శ్రీ పాఠశాల నోడట్ అధికారి శివ రతన్ ఐటిఎస్ అన్నారు. బుధవారం కొత్తూరు మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కేంద్ర బృందం సభ్యులు సందర్శించి విద్యార్థుల చదువులు, క్రీడలు, డిజిటల్ నైపుణ్యాలు, శాస్త్ర సాంకేతిక విద్యపై పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి శివ రతన్ ఐటిఎస్ మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం కింద అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని వివరించారు. ఆటల్ ల్యాబ్ ఐసిటి ల్యాబ్, స్టెమ్ ల్యాబ్, ఏఆర్‌విఆర్, లైబ్రేరీ, మ్యూజిక్, కరాటే, ఐఎఫ్‌పి తలిగిన తరగతులను సైతం పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని, వాటిని అందిపుచ్చకొని విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, నాగమణి, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఏఎంఓ జయచంద్రా రెడ్డి, నెల్సన్ లైజాన్ ఆఫీసర్, షాద్‌నగర్ ఆర్‌డిఓ ఎన్.ఆర్ సరిత, ఎంపిడివో అరుంధతి, తహశీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంఈఓ వెంకటరామిరెడ్డితోపాటు వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** హస్తినాపురం డివిజన్ పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్‌రెడ్డి బుధవారం జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఇఇని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కాలనీ రోడ్లు పూర్తి స్థాయిలో పనులు కాకపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. కాలనీ ప్రజలను దృష్టిలో పెట్టుకుని పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు డిమాండ్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం షాద్‌నగర్ కోర్టు ముందు న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకువాలని రెండు నెలల క్రితం ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలంపూర్ నుండి బార్ అసోసియేషన్ చేపట్టిన పాదయాత్ర షాద్‌నగర్‌కు చేరుకోవడంతో స్థానిక న్యాయవాదులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ధర్నా అనంతరం పాదయాత్రను న్యాయవాదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు నర్వ వేణుగోపాల్‌రావు, గుండిబావి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నియంత్రించేందుకే రక్షణ చట్టం తీసుకురావాలని కోరడం జరుగుతుందని వివరించారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు పాదయాత్ర కొనసాగిస్తామని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు గంతల శివయ్య, సబియా సుల్తాన, ఇంజమూరి నర్సింలు, కంచి రాజగోపాల్, ఎంఏ కరీం, చెంది మహేందర్‌రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, చేవెళ్ళ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి చేగూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడిగా జక్క రవీందర్ రెడ్డి



**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్మెట్ :** అబ్దుల్లాపూర్ మెట్ మండల నూతన సర్పంచ్‌ల సమావేశం స్థానికంగా ఏర్పాటు చేసుకుని అన్ని గ్రామాల సర్పంచ్‌ల సమక్షంలో బుధవారం ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జక్క రవీందర్ రెడ్డి (గండిచెరువు), ప్రధాన కార్యదర్శిగా కందికంటి విజయ్ కుమార్ (బండరావిరాల), ఉపాధ్యక్షులుగా ఉప్పు మాధవి నవీన్ కుమార్ (బలిజగూడ), కోట ప్రభాకర్ రెడ్డి(పిగ్లీపూర్), రాచపాక నవనీతమహేశ్(అనాజ్‌పూర్), కోశాధికారిగా ఎర్రవల్లి గౌరీశంకరాచారి(బాట సింగారం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు మందుగుల విజ శ్రీశైలం గౌడ్(అబ్దుల్లాపూర్ మెట్), పబ్బతి బాలకిషన్ గౌడ్ (చిన్నరావిరాల), కోలన్ లక్ష్మీప్రసన్న రవీందర్ రెడ్డి (కవాడిపల్లి), దేశారం రాఘవేందర్ గౌడ్ (ఇనాంగూడ), అంతటి హేమలత జంగయ్య గౌడ్ (గుంతపల్లి), ఎర్ర వెంకటేష్ యాదవ్ (జాఫర్ గూడ), మేడిపల్లి ప్రియ చంద్ర శేఖర్ గౌడ్(మజీద్ పూర్), అల్లి ఐలయ్య యాదవ్(లష్కర్ గూడ) తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా చెరువులు అభివృద్ధి చేయండి

రెండో విడతగా 14 చెరువుల అభివృద్ధికి సన్నాహం : హైడ్రా కమిషనర్ రంగనాథ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** నగరంలో చెరువుల అభివృద్ధిని వేగవంతం చేయాలని హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్ అధికారులను ఆదేశించారు. చెరువులలో మురుగు నీటిని వెంటనే తొలగించాలని, చెరువు ఎఫ్‌టిఎల్ పరిధి ఎక్కడా తగ్గకుండా చూడాలన్నారు. రామచంద్రాపురంలోని గంగారం చెరువుతో పాటు ఈర్ల చెరువును హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హైడ్రా రెండో విడత చేపడుతున్న14 చెరువులలో ఈ రెండు చెరువులు కూడా ఉన్నాయనే విషయం విధితమే. వరద కాలువ ద్వారానే కాకుండా, నేరుగా మురుగు వివిధ ప్రాంతాల్లో చెరువులోకి ప్రవేశించడం, గుర్రపు డెక్కతో చెరువులు దుర్గంధభరితంగా మారడానికి గల కారణాలను పరిశీలించారు. చెరువుల్లోకి నేరుగా మురుగు నీరు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. మురుగు కాలువలన్నింటినీ అనుసంధానం చేసి ఎస్‌టిపి (మురుగునీటి శుద్ధి కేంద్రం) వద్ద ట్రీట్ అయిన తర్వాతే చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాలన్నారు. గంగారం చెరువు 111 ఎకరాల మేర విస్తరించి ఉందని, అలాగే ఈర్ల చెరువు 32 ఎకరాల వరకూ ఉంది, కాబట్టి ఈ చెరువుల ఎఫ్‌టిఎల్ పరిధిలు ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గవద్దని ఆయన అధికారులను ఆదేశించారు. బఫర్ జోన్‌తో పాటు చెరువుల వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలన్నారు. పార్కులు, పిల్లల ప్లే ఏరియాలు, అన్ని వయసులవారు సేద దీరేలా సీటింగ్ ఏర్పాట్లు అన్నీ అందుబాటులోకి రావాలని సూచించారు. చెరువు చుట్టూ ఎత్తుగా పెరిగి నీడనిచ్చే చెట్లను కూడా పెంచేందుకు అవసరమైన స్థలం ఉండేలా చూడాలని, చెరువుల్లోకి మురుగు నీరు నేరుగా చేరకుండా ఎస్‌టిపిల ఏర్పాటుకు, మురుగు నీరు సెడిమెంటేషన్ పాండ్ నిర్మాణానికి అవసరమైన స్థలం ఉండేలా చూసుకోవాలని సూచించారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్లపాపయ్యతో పాటు పలువురు అధికారులు ఈ పర్యటనలో ఉన్నారు.

## ప్రతిరోజు 'డోర్ టు డోర్' చెత్త సేకరణ

జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ ఆదేశం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రతి రోజూ తప్పనిసరిగా 'డోర్ టు డోర్' చెత్త సేకరణ చేపట్టేలా పర్యవేక్షణ చేయాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్ రవి కిరణ్ తో కలిసి బుధవారం ఇందిరా పార్క్ గాంధీ నగర్ నుండి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వరకూ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పారిశుద్ధ్య తనిఖీలు చేపట్టారు. క్షేత్ర స్థాయిలో స్వచ్ఛ ఆటోల హాజరు, రెగ్యులర్ పారిశుద్ధ్య కార్యకలాపాలను కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. స్వచ్ఛ ఆటో పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజూ తప్పనిసరిగా డోర్ టు డోర్ చెత్త సేకరణ చేసేలా పర్యవేక్షణ చేయాలని డిప్యూటీ కమిషనర్‌లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డిఇఇ, ఎఇలను కమిషనర్ ఆదేశించారు. పబ్లిక్ ప్లేస్‌లు, పార్కులు, రహదారులు, రోడ్లు, జంక్షన్‌లు పరిశుభ్రంగా ఉండేలా ఫోకస్ పెట్టాలని కమిషనర్ సూచించారు. పారిశుద్ధ్య పర్యవేక్షణలో అలక్ష్యాన్ని సహించేది లేదని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దాలని ఆర్‌వి.కర్ణన్ కోరారు.

# సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు కేనైన్‌లు

కమిషనరేట్ పరిధిలో18కి చేరిన పోలీస్ జాగిలాల సంఖ్య

సిఎస్‌డబ్ల్యు హెడ్‌క్వార్టర్స్ ఎడిసిపి హనుమంతరావు



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యు హెడ్ క్వార్టర్స్ ఎడిసిపి హనుమంతరావు తెలిపారు. ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదక ద్రవ్యాల గుర్తింపుకు 2, ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు. సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో సిరానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), సిరాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు. నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఎడిసిపి తెలిపారు. బీడీ టీం ఆర్‌ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్‌ఎస్‌ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని ఆయన తెలిపారు.

పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని వివరించారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల సమావేశాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు. ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం, మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయపడుతున్నాయన్నారు. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, మెతాంఫటమైన్, ఒపియం, ఎండి ఎంఎ,హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పనిచేస్తున్నాయన్నారు.

**ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం...** సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందన్నారు. నార్కోటిక్ కేటగిరీకి చెందిన కేనైన్ తేజ' 2024–25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందని పేర్కొన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కేనైన్ రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో,అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు.

**బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్...** బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి. లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా, బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.

# వైద్యం వికటించి మహిళకు అబార్షన్

ప్రయివేట్ ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

**ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం :** ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం వికటించి 8 నెలల పసిపాప మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు బంధువులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి. నగరంలోని బాలపూర్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కడారి మహేశ్వరి గర్భం దాల్చిన నాటి నుంచి ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో సాయిహర్ష(మంజుల) ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతుంది. అయితే మహేశ్వరి మంగళవారం రాత్రి సాయి హర్ష ఆసుపత్రికి రావటంతో డాక్టర్ ఎలాంటి శస్త్ర చికిత్సలు చేయకుండా నిర్లక్ష్యం వహించిందని, ఆరోగ్య పరిస్థితి విషమించటంతో అత్యవసర నిమిత్తం మంచాల్ రోడ్డు సమీపంలో ఉన్న విజయలక్ష్మి ప్రయివేట్ ఆసుపత్రికి తరలించి అబార్షన్ చేయగా అప్పటికే కడుపులో ఉన్న 8 నెలల పసి పాప మృతి చెందినట్లు అక్కడి వైద్యులు దంపతులకు, బంధువులకు సూచించారు. దీంతో బంధువులు ఆందోళన చెంది సాయిహర్ష డాక్టర్ మంజుల నిర్లక్ష్యంతోనే పసి పాప మృతి చెందిందని ఆరోపిస్తూ ఆసుపత్రి ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోని, ఆసుపత్రిని సీజ్ చేసి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.




# కొబ్బరి పీచు పొడితో టీ పౌడర్ తయారు

సింథటిక్ రంగులతో చెలగాటం

టాస్క్‌ఫోర్స్ దాడితో వెలుగులోకి వ్యవహారం

**ప్రజారాజ్యం/సిటీబ్యూరో:** కొబ్బరిపీచును పౌడర్‌గా చేసి సింథటిక్ రంగుల మిక్సింగ్‌తో టీ పౌడర్‌గా విక్రయిస్తున్న వైనం టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడితో వెలుగులోకి వచ్చింది. టీ పొడి రాకెట్ వ్యవహారం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు సనత్‌నగర్ ప్రాంతంలో జగన్నాథ్ బిష్ణోయ్ అనే నిందితుడు అత్యంత అమానవీయంగా టీ పొడిని తయారు చేస్తున్నట్లు తెలుసుకుని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగింది. మొక్కల పెంపకానికి వాడే కోకోపేట్ (కొబ్బరి పీచు పొడి)ని ప్రధాన వస్తువుగా వాడుతూ, దానికి తక్కువ నాణ్యత కలిగిన టీ డస్ట్ మిక్స్ చేస్తున్నాడు. ఈ మిశ్రమానికి అసలైన టీ రంగు రావడానికి 'సన్సెట్ యెల్లో', 'టార్ట్రజైన్ ఆరెంజ్' వంటి నిషేధిత సింథటిక్ రంగులను, బెల్లం నీటిని కలిపి రోడ్ సైడ్ టీ బండ్లకు, చిన్న డీలర్లకు సరఫరా చేస్తున్నాడు. పోలీసులు దాడులు చేసిన సమయంలో 120 కిలోల కల్తీ టీ పొడితో పాటు 138 కిలోల కోకోపేట్ మిశ్రమం స్వాధీనం చేసుకోవడం గమనార్హం. ఇదిలాఉండగా ఈ తరహా కల్తీ పదార్థాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాలల్లో కలిపే రసాయనాలు గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు దారితీస్తే, టీలో కలిపే కోకోపేట్, రసాయన రంగులు జీర్ణవ్యవస్థను పూర్తిగా నాశనం చేసి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయి. తక్కువ ధరకు వస్తుందన్న ఆశతో రోడ్డు పక్కన ఉండే టీ బండ్లు, చిన్న హోటళ్ల యజమానులు ఈ కల్తీ పొడిని కొనుగోలు చేస్తూ వినియోగదారుల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో పోలీసులు, ఆహార భద్రతా అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, కేవలం గుర్తింపు పొందిన విక్రేతల వద్దనే టీ పొడి, పాలను కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఆహార తయారీ లేదంటే విక్రయాలు జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, కల్తీకి పాల్పడే వారిపై పిడి యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు



షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/కొత్తూరు:** అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. బుధవారం కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో కొత్తూరు, నందిగామ మండలాలకు చెందినలబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ప్రొసిడింగ్స్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా కులం, మతం, వర్గ బేదాలు లేకుండా అర్హులైన పేదలను గుర్తించి వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొత్తూరు మండలానికి 60, నందిగామలో 120 డబుల్‌బెడ్‌రూం ఇండ్లను నిర్మించడం జరిగిందని తెలిపారు. గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకే ఇండ్లు ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ఇచ్చేందుకు అధికారులు సర్వే చేస్తున్నారని, సర్వేల ఆధారంగా ఇస్తామని తెలిపారు. త్వరలోనే షాద్‌నగర్‌లో సైతం లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ సరిత, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, నయాబ్ తహసీల్దార్ జంగయ్య, ఆర్‌ఐ సంజీవ, ఎంపిడిఓ అరుంధతి, మున్సిపల్ చైర్‌బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు హేమా వీరమోని దేవేందర్, కోస్గి శ్రీనివాస్, రాజేందర్‌గౌడ్, రవీందర్, సోమ్లానాయక్, సర్పంచ్‌లు దయానంద్‌గుప్తా, మర్రోళ్ల జగన్, సునీతమల్లారెడ్డి, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, నాయకులు అంబటి ప్రభాకర్, జెనిగె జగన్, శివశంకర్‌గౌడ్, హరినాథ్‌రెడ్డి, నరసింహులు, కుమార్‌గౌడ్, చంద్రపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## 5నుంచి ఎఫ్ఎస్ఎల్ రాత పరీక్షలు

పోలీసు రిక్రూటెమెంట్ బోర్డు చైర్మన్ వివి శ్రీనివాస్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ స్టేట్ లేవల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (టిఎస్‌ఎల్‌పిఆర్‌బి)ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్‌ఎస్‌ఎల్) డైరెక్ట్ రిక్రూటెమెంట్ రాత పరీక్షలు మార్చి 5,6,7 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు బోర్డు చైర్మన్ వివి శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 1:5 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థులు ఫిబ్రవరి 26 ఉదయం 8 గంటల నుంచి మార్చి 4 అర్ధరాత్రి 12 గంటల వరకు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ www.tgprb.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన తెలిపింది. హాల్ టికెట్ డౌన్‌లోడ్‌లో ఏవైనా సమస్యలు ఎదురైతే support@tslprb.inకు ఈమెయిల్ చేయాలన్నారు. పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య 9391005006 నంబర్‌ను కూడా సంప్రదించాలని సూచించారు. బోర్డు ద్వారా ఎలాంటి భౌతిక హాల్ టికెట్లు పోస్టు, కొరియర్ ద్వారా పంపించబడవని ఆయన స్పష్టం చేశారు.

## గంజాయి పట్టివేత.. ముగ్గురు రిమాండ్



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకొని ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ బాలరాజు వివరించారు. బుధవారం ఫరూఖ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ బాలరాజు మాట్లాడుతూ మండల పరిధిలోని చింతగూడ గ్రామ పరిధిలో ఉన్న శ్రీ బాలాజీ ఫౌల్ట్రి ఫామ్‌లో టికెదార్‌గా పనిచేస్తున్న బిహార్ రాష్ట్రానికి చెందిన ఆత్మమహాతో స్వరాష్ట్రం నుంచి గంజాయిని తెప్పించాడు. తెచ్చిన గంజాయిని చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బూర్గుల, కాశిరెడ్డిగూడ, చింతగూడ, బాలానగర్, షాద్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతోనే దాడులు చేశామని వివరించారు. పక్కాగా వచ్చిన సమాచారంతోనే దాడులు చేసి ఆత్మమహాతో వద్ద ఉన్న 1.7కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకోవడంతోపాటు ఈ అక్రమ వ్యాపారానికి సహకరిస్తున్న బిహార్ రాష్ట్రానికి చెందిన సుశీల్‌కుమార్, ప్రేమ్‌రామ్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ బాలరాజు వివరించారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ బాలరాజు, ఎస్ఐ వెంకటేశ్వర్లుతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/షాబాద్:** కుటుంబ కలహాలతో వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున సంఘటన బుధవారం షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామానికి చెందిన మద్దురి సత్తయ్య (46) బుధవారం తన పొలం దగ్గర డ్రిప్ పైపుతో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయంమై మృత్యుడి భార్య సావిత్రిని విచారించగా నా భర్తకు సోదరుడు, ఐదుగురు అక్కలు ఉన్నారని, వారు ఫోన్ చేసి మాకు రిజిష్టర్ చేసిన భూమి కబ్జా ఇవ్వాలని ఫోన్‌లో ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. మద్యాహ్నాం మద్యం తాగి ఇంట్లో నుంచి వెళ్లి ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడని భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు. భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వ్యక్తి దారుణ హత్య

**ప్రజారాజ్యం/సనత్‌నగర్:** కత్తిపోట్లతో శంకర్ అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. బుధవారం తెల్లవారుజామున భరత్‌నగర్ వంతెన పక్కన శంకర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచి చంపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని కర్ణాటక వాసిగా గుర్తించారు. రెండేండ్లుగా మూసాపేట్‌లోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నారు. వివాహేతర సంబంధమే ఈహత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

